www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం | 04 | జూన్ | 2026 | పేజీలు: 08




జాతీయ స్థాయిలో సూర్యాపేట మున్సిపాలిటీకి ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా ఒకప్పుడు పేరు గాంచిన విషయం తెలిసిందే. నాటి నుండి ఈ మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది వెనుకకు తిరిగి చూడకుండా తమ చరిష్మాను ఇంతకాలం అలాగే కొనసాగించుకుంటూ వస్తున్నారు. ఇంతలో ప్రభుత్వ మార్పునా...లేక అధికారుల మార్పునా.... తెలియదు కానీ సూర్యాపేట మున్సిపాలిటీలోని ఆయా శాఖల్లో అనేక అవినీతి మార్పులు కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే సూర్యాపేట జిల్లా కేంద్రంతో పాటు మున్సిపల్ శాఖ పరిధిలోని శివారు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురి అవుతున్నా అక్రమంగా ఇంటి నిర్మాణాలు అనేకం చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు దారి తీస్తోంది.

# అక్రమ నిర్మాణాలపై అడ్డుకట్టేది...!

**మున్సిపల్ అనుమతి లేకున్నా శర వేగంగా ఇంటి నిర్మాణపు పనులు**

**చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు**

**అట్టి స్థలంపై కోర్టులో నడుస్తున్న వివాదం**

**మున్సిపల్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న బాధితులు**

**న్యాయం కోసం ఎదురు చూపు**





**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** జాతీయ స్థాయిలో సూర్యాపేట మున్సిపాలిటీకి ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా ఒకప్పుడు పేరు గాంచిన విషయం తెలిసిందే. నాటి నుండి ఈ మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది వెనుకకు తిరిగి చూడకుండా తమ చరిష్మాను ఇంతకాలం అలాగే కొనసాగించుకుంటూ వస్తున్నారు. ఇంతలో ప్రభుత్వ మార్పునా...లేక అధికారుల మార్పునా.... తెలియదు కానీ సూర్యాపేట మున్సిపాలిటీలోని ..మిగతా 2లో

## నేడు పాలమూరుకు సీఎం రాక

**జూన్ 4, 5న ఉమ్మడి మహమూబ్ నగర్‌లో పర్యటించనున్న రేవంత్ రెడ్డి**

**ఏర్పాట్లపై మంత్రి జూపల్లి సమీక్ష**

**హెలిప్యాడ్‌ను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి :** ఉమ్మడి పాలమూరు జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులను వేగవంతం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జూన్ 4, 5 తేదీల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు. పలు ఎత్తిపోతల ..మిగతా 2లో

## బడులకు మౌలిక వసతుల కల్పన



**కలెక్టర్ అనురాగ్ జయంతి**

**లోతుకుంట కేజీబీవీని సందర్శించిన కలెక్టర్**

**లైబ్రరీ ఏర్పాటుతో విద్యార్థులకు సన్మార్గం**

**వలిగొండ/ అక్షిత న్యూస్:** విద్యార్థుల మెరుగైన విద్య కోసం అవసరమైన మౌలిక వసతులు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ అధికారులను ..మిగతా 2లో

## పారిశ్రామిక ప్రగతికి మరో మైలురాయి

**తెరానిమ్ బయోలాజిక్స్ యూనిట్‌ను ప్రారంభించిన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ**

2






## ఉద్యాన పంటలే రైతుల భవిష్యత్‌కు భరోసా

**ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఆయిల్ పామ్ ఉద్యాన పంటలే రైతుల భవిష్యత్‌కు భరోసా**

**ప్రత్యామ్నాయ పంటల సాగు నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి**

**పంట అవశేషాలకు నిప్పు పెడితే కఠిన చర్యలు తప్పవు**

**ఖరీఫ్ సాగు ప్రణాళికపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల**

2

## నేడు పాలమూరుకు సీఎం రాక

మొదటి పేజీ తరువాయి...

పథకాలు, రిజర్వాయర్లు, పంప్‌హౌస్‌లను పరిశీలించడంతో పాటు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నారు.

**ఏర్పాట్ల పరిశీలన**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో నేపథ్యంలో జడ్చర్లలోని కల్వకుర్తి ఎక్స్ రోడ్ వద్ద హెలిప్యాడ్, భద్రతా ఏర్పాట్లను ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో కలిసి పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. గంగాపూర్ ఏరియా ఆసుపత్రి వద్ద బహిరంగ సభ ఏర్పాట్లను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.

## బడులకు మౌలిక వసతుల కల్పన

మొదటి పేజీ తరువాయి...

ఆదేశించారు. వలిగొండ మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం కేజీబీవీలో జరుగుతున్న సెప్టిక్ ట్యాంక్ పనులను ఆయన పరిశీలించారు. అలాగే కరెంటు సమస్యను, మంచినీటి సమస్యను విద్యార్థులకు రానివ్వకూడదని ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులకు తెలియజేసి పరిష్కార మార్గాన్ని చూపాలని ఆయన అన్నారు. అలాగే పాఠశాల వద్దకు బస్సు రావడానికి ఆర్టీసీ డిపో మేనేజర్ తో సైతం ఆయన ఫోన్ లో మాట్లాడి బస్సును పంపించానని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దాలని సంకల్పంతో ప్రభుత్వాలు అన్ని రకాల వసతులు కల్పిస్తూ మెరుగైన ఫలితాల కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డి డిఇఓ బిక్షపతి, ఎమ్మార్వో దశరథ, ఎంఈఓ సుంకోజు భాస్కర్, జి సి డి వో రాధ, ప్రిన్సిపల్ దుర్గ సర్పంచ్ గండు రాములు తదితరులు పాల్గొన్నారు.

**వాసవి రైస్ మిల్లు తనిఖీ**

అలాగే మండలంలోని నాగారం వద్ద ఉన్న వాసవి రైస్ మిల్లును కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించి ఇప్పటివరకు ఎన్ని లారీలు దిగుమతి చేసుకున్నారని అడిగి తెలుసుకున్నారు అలాగే మిల్లర్లు రైతులను ఇలాంటి ఇబ్బందులు పెట్టకుండా దానం దిగుమతి చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

## పారిశ్రామిక ప్రగతికి మరో మైలురాయి

**తెరానిమ్ బయోలాజిక్స్ యూనిట్ ను ప్రారంభించిన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ**

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో :** తెరానిమ్ బయోలాజిక్స్ యూనిట్ ప్రారంభం ద్వారా తెలంగాణ బయోఫార్మా రంగంలో మరో కీలక ముందడుగు పడిందని, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఇది నూతన ఊతాన్ని అందిస్తుందని మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోరపట్ల శివారులో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన తెరానిమ్ బయోలాజిక్స్ తయారీ యూనిట్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం, పారదర్శక విధానాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉండటంతో ప్రపంచ స్థాయి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. బయోటెక్నాలజీ, ఔషధ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే దేశంలో అగ్రగామిగా నిలిచిందని, ఔషధ రంగంలో ఆధునిక సాంకేతికతతో కూడిన తెరానిమ్ బయోలాజిక్స్ వంటి సంస్థల రాకతో రాష్ట్రం అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిజఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ కలెక్టర్ పాండు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై అడ్డుకట్టేది...!




మొదటి పేజీ తరువాయి...

ఆయా శాఖల్లో అనేక అవినీతి మార్పులు కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే సూర్యాపేట జిల్లా కేంద్రంతో పాటు మున్సిపల్ శాఖ పరిధిలోని శివారు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురి అవుతున్నా అక్రమంగా ఇంటి నిర్మాణాలు అనేకం చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు దారి తీస్తోంది. చిన్న చిన్న విషయాలకే హడావుడి చేసే అధికారులు, సిబ్బంది కొన్ని స్థలాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని సూచించినప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడక పోవడం పట్ల పట్టణ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అదే కోవలోకి చెందిన భగత్ సింగ్ నగర్ లోని ఓ భూ వివాద స్థలంలో కడుతున్న అక్రమ నిర్మాణ పనులకు అడ్డుకట్ట ఆ అధికారులు ఎందుకు అడ్డుకట్ట వేయలేక పోతున్నారని ప్రశ్నిస్తున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్తే అట్టి స్థలంపై డాక్యుమెంట్స్ చూసి సరైన పత్రాలు ఉన్న వారికి తప్పక న్యాయం చేస్తామని చెప్తూ దాటవేసే ధోరణి ప్రదర్శిస్తున్నారని ఓ మహిళా బాధితులు ఆరోపిస్తున్నారు.

**జరుగుతున్న తతంగం ఇది**

కాగా ఈ విషయం గత సుమారు రెండేళ్లకు పైగా సంబంధించినది అయినప్పటికీ ఓ స్థలంలో శాఖ అనుమతులు లేకుండా తాజాగా జరుగుతున్న ఇంటి నిర్మాణ విషయం గురించి నేడు పట్టణంలో రచ్చ సాగుతోంది. మున్సిపల్ పరిధిలోని 19 వార్డు భగత్ సింగ్ నగర్ లోని పారేపల్లి పద్మావతి భర్త అశోక్ అను దంపతులకు సర్వే నంబర్ 219 లో 423 గజాల స్థలం ఉండగా, అందులో 130 గజాల స్థలంలో ఓఎస్ నంబర్ 316/2020 లో సూరకంటి విజయమ్మ



అనే మహిళ అక్రమంగా ఇంటి నంబర్ తీసుకున్నదని పద్మావతి ఆరోపిస్తూ అట్టి స్థలంపై కోర్టులో ఐఏ నంబర్ 33/2026 లో పిటిషన్ దాఖలు చేసినట్లు పద్మావతి తెలిపింది. ప్రస్తుతం ఆ భూమి కోర్టు విచారణలోనే ఉంది. కాగా పద్మావతి, విజయమ్మల మధ్య నెలకొన్న ఈ స్థల వివాదంలో దొంతగాని వసంత అనే మహిళ ప్రస్తుతం ఇంటి నిర్మాణం చేపడుతుందని పద్మావతి రెండేళ్ల క్రితం మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేసింది. అట్టి పత్రాన్ని పరిశీలించిన నాటి మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, టౌన్ ప్లానింగ్ అధికారి శశి కుమార్ లు ఈ స్థలశీపై రెండు రిజిస్ట్రేషన్ లో ఉండడంతో ఖంగుతిని దీనిపై తప్పుడు సమాచారం ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేసి 2024 టిజి బిపాస్ ద్వారా 13 సెప్టెంబర్ 2024 న ఇంటి నిర్మాణ అనుమతిని రద్దు చేశారు. ఈ నేపథ్యంలో ఆ అధికారులు ఇక్కడి నుండి బదిలీ కావడంతో ఇదే అదునుగా భావించి ఎవరి ప్రోద్బలమో ఏమో గానీ ఆ ఇంటి నిర్మాణాన్ని దాదాపు పూర్తి చేసుకోవడంతో అధికారుల అనుమతి లేకుండా ఇంటి నిర్మాణశీ ఎలా పూర్తి అయ్యిందా అని కాలనీ వాసులు గుసగుస లాడుకుంటున్నారు. అందుకు విషయం తీసుకున్న పద్మావతి అనే మహిళ 23 జనవరి, 2026 , 31 మార్చి 2026, 20 ఏప్రిల్ 2026 న మూడు సార్లు కమీషనర్ హనుమంత్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి సోమయ్యలను కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని వివరించి, ఇట్టి స్థలంలో ఇంటికి అనుమతి లేకుండా ఎలా నిర్మాణం చేపడుతున్నారని అధికారులను ప్రశ్నించింది. అందుకు వెంటనే స్పందించిన కమీషనర్ 21 జనవరి 2026 న మున్సిపల్ యాక్ట్ 2019 జీవో ప్రకారం వివాదం ఉన్న స్థలము అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరిస్తూ సదరు మహిళకు నోటీసులు జారీ చేశారు. ఇదిలా ఉండగా ఈ ఐదు నెలల కాలంలో ఏమి జరిగిందో ఏమి కానీ ఆ ఇంటి స్థలంలో ఎటువంటి మున్సిపల్ అనుమతులు లేని అక్రమ నిర్మాణం దాదాపు పూర్తి కావడం కొసమెరుపు. ఇందుకు అధికారుల చుట్టూ తాను కాళ్లు అరిగేలా తిరుగుతున్నప్పటికీ మాకు ఎటువంటి సమాధానం చెప్పకుండా సరైన పత్రాలు ఉన్న వారికి న్యాయం చేస్తానని కమిషనర్ దాటవేస్తూ సదరు మహిళ ఇళ్లు పూర్తి చేసే వరకు కాలం గడిపారని మహిళా ఆరోపిస్తోంది. ఇప్పటికైనా టీజీ బిపాస్ జిల్లా టాస్క్ ఫోర్స్ చైర్మన్ గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ దీనిపై విచారణ జరిపి తనికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటోంది.

**అక్రమ నిర్మాణాలపై కొరడా జులిపిస్తాం**
**హన్మంత రెడ్డి, మున్సిపల్ కమీషనర్, సూర్యాపేట**

సూర్యాపేట మున్సిపల్ పరిధిలో ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు చేపట్టినా, ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసేం ప్రయత్నం చేసి చట్టపరమైన చర్యలు తప్పవు. ఈ అక్రమ నిర్మాణంపై నాకు ఇప్పటికే పిర్యాదులు అందాయి. దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారికి సమగ్ర విచారణ జరిపి తనకి నివేదిక అందించాలని కోరాను. అందుకు అధికారి స్థలం వద్దకు వెళ్లి నిర్మాణపు పనులను ఆపించడం జరిగింది. అయినప్పటికీ మళ్ళీ నిర్మాణం చేపడుతున్నట్లు దృష్టికి వచ్చింది. వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం.

# ఉద్యాన పంటలే రైతుల భవిష్యత్‌కు భరోసా

**ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఆయిల్ పామ్ ఉద్యాన పంటలే రైతుల భవిష్యత్‌కు భరోసా**

**ప్రత్యామ్నాయ పంటల సాగు నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి**

**పంట అవశేషాలకు నిప్పు పెడితే కఠిన చర్యలు తప్పవు**

**ఖరీఫ్ సాగు ప్రణాళికపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** వాతావరణ మార్పులు ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సిపి సునీల్ దత్ వైరా సత్తుపల్లి ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్ మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత వాతావరణ శాఖతో పాటు పలు అంతర్జాతీయ వాతావరణ సంస్థలు ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు.

జిల్లాలోని జలాశయాల్లో ప్రస్తుతం ఉన్న డెడ్ స్టోరేజ్ నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాల కోసం మాత్రమే వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచామని పచ్చి రొట్టె విత్తనాలను సబ్సిడీపై అందజేయనున్నట్లు పేర్కొన్నారు. తక్కువ నీటి అవసరమయ్యే పంటలను రైతులు సాగు చేయాలని సూచించిన మంత్రి ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిపారు.

భవిష్యత్తులో ఇటువంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా యాక్షన్ ప్లాన్‌తో గ్రామ, వార్డ్ సభలు

**సభల్లో తెలియజేయాలిసిన అంశాల పైన అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన**

**జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు సమన్వయముగా పని చేయాలి**

**ఓటరు జాబితా, పంటల మార్పిడి, పారిశుద్యం తదితర అంశాల మీద ప్రజలకు విస్తృత అవగాహన**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ అక్షిత బ్యూరో :** ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలోలి భాగంగా గురువారం నుండి నిర్వహించనున్న గ్రామ, వార్డ్ సభలను పకడ్బందీగా నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి అన్నారు

ప్రజపాలన ప్రగతి ప్రణాళిక లో భాగం గా రేపటి నుండి నిర్వహించే గ్రామ, వార్డ్ సభల ఏర్పాట్ల మీద అలాగె అవగాహన కల్పించాలిసిన అంశాల మీద వివిధ శాఖల జిల్లా మండల, గ్రామ స్థాయి అధికారులు,మండల స్పెషల్ అధికారులు, గ్రామ సభ ల స్పెషల్ అధికారుల కి లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి బుధవారం మెయిన్ కాన్ఫరెన్స్ హాల్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ....ఈ నెల 4, 6, 9, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు, వార్డు సభలను నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో గ్రామ, వార్డు సభలను పక్కాగా నిర్వహించి వివిధ అంశాల మీద ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు



ఓటరు జాబితా సవరణ, పంటల మార్పిడి, పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల పైన ప్రజలకు విస్తృత అవగాహన కలిగించాలన్నారు

భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ గురించి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం, ఎన్నికల సిబ్బంది విధులు, పౌరుల భాగస్వామ్యం, ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై అవగాహన పెంచడం ద్వారా ప్రతి అర్హ పౌరుడు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావడానికి సహకరించాలని అధికారులు కృషి చేయాలన్నారు

ఘన వ్యర్థాల నిర్వహణ లో ఉన్న నిబంధనలను, గృహాల బాధ్యత, భారీ వ్యర్థాల ఉత్పత్తి నిబంధన లు, స్థానిక సంస్థల పాత్ర, విస్తృత బాధ్యత,ల్యాండ్ ఫిల్స్ భవిష్యత్ తదితర అంశాల మీద సభల్లో ప్రజల కి అవగహన కల్పించాలన్నారు

**రానున్న వర్ష కాల నేపథ్యంలో...**

గ్రామిణ , పట్టణ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా...

సీజనల్ వ్యాధుల నివారణ కోసం డ్రైనేజి ల నిర్వహణ, వాటర్ ట్యాంక్ లను క్లీన్ గా పెట్టడం, దోమల నివారణకు డ్రై డే నిర్వహించడం, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయడం, శానిటేషన్ నిర్వహణ, వేడి నీరు తాగడం ఆవశ్యకత గురించి దండోరా వేయడం తదితర అంశాల మీద సభల్లో అవగాహన కల్పించాలన్నారు

వ్యవసాయ శాఖ అధికారులు పంటల మార్పిడి కి సంబందించి పప్పు దినుసులు, నూనె పంటల అవశ్యకత ను, జాతీయ ఎరువుల చట్టం, సాయిల్ ప్రిపరేషన్ కి అలాగే పంటల కోసం ఎరువులను ఎలా వాడాలన్నా అంశాల మీద తెలియజేయాలన్నారు

**పర్యావరణ పరిరక్షణలో భాగంగా..**

గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఎవెన్యూ, కమ్యూనిటీ ప్లాంట్ ఏర్పాటు ప్రాధాన్యత, ఇరిగేషన్ శాఖ అధికారులు వర్షాకాలంలో వరదలు సంభవిస్తే.. ప్రజలు పాటించాలిసిన నియమాలను, జాగ్రత్త లని తెలియజేయాలన్నారు

గ్రామ, వార్డు సభలలో ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా కృషి చేయాలన్నారు.

సభల నిర్వహణకు నిర్ణీత షెడ్యూల్ తయారు చేసి, తదనుగుణంగా ముందుకెళ్లాలన్నారు.

ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ బెన్ షా లోం, జడ్పీ సీఈఓ రంగారావు, ఆర్డీఓ లు గోపిరామ్, కిరణ్ ప్రకాష్,ఏసీపీ భీమ్ శర్మ వివిద శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు,మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు

# ఇటిక్యాల ఎస్ఐ రవికి ఉత్తమ సబ్ ఇన్స్పెక్టర్ అవార్డు ప్రధానం

**నేరాలు అదుపుచేయడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్సై రవి**



**ఇటిక్యాల అక్షితన్యూస్ :** జోగులాంబ గద్వాలజిల్లాఇటిక్యాల మండల సబ్, ఇన్స్పెక్టర్, రవికి జిల్లాస్థాయి ఉత్తమ ఎస్సై అవార్డు లభించింది. శాంతి భద్రతల పరిరక్షణలో మంచి ప్రతిభ కనబరిచినందుకు నేరాల అదుపులో ప్రత్యేక చొరవ చూపినందుకు ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర సలహాదారులు, ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధిఏపీ.జితేందర్,రెడ్డి,జిల్లాఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్,జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు చేతులమీదుగాఇటిక్యాల ఎస్ఐ రవిఈఉత్తమ సేవపురస్కారాన్నిఅందుకున్నారు. ఇటిక్యాల స్టేషన్ పరిధిలో ఎస్సైగా బాధ్యతలుస్వీకరించినప్పటి నుండి తనదైన శైలిలోసేవలనుఅందిస్తున్నారు. మండల పరిధిలో ప్రజలకు అసాంఘిక కార్యకలాపాలు పోలీసు వ్యవస్థ పైనమ్మకం కలిగేలా ఫ్రెండ్లీ పోలీసింగు విధానాన్ని అమలుచేస్తూ బాధితులకు, ప్రజలకు అవగాహన కల్పించినేరాలగుర్తింపును సులభతరంచేసి ప్రజలకుమెరుగైనసేవలుఅందించినందుకుగానుఆయనను వార్డుకు ఎంపిక చేసి అవార్డు ప్రధానం చేశారు.

ఉత్తమ ఎస్ఐ అవార్డు అందుకోవడం పై ఎస్సై రవి అర్థం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ అవార్డు రావడం ఎంతోసంతోషంగాఉందని దీనికి కారణమైన జిల్లాఎస్పీ, జిల్లాఉన్నతాధికారులకృషిఉందని ఆయన తెలిపారు. ఈపురస్కారంనాఒక్కడిది కాదనీ, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ సిబ్బంది సమిష్టి కృషి వల్ల ఇది సాధ్యమైందనీ,మండలప్రజలసహకారం వలనే ఇది సాధ్యమని ఎస్ఐ రవి అన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతగా పనిచేస్తూ ఇటిక్యాల మండలాన్ని నేర రహిత మండలం గా మార్చడానికి తన వంతు కృషి చేస్తానని ఎస్ఐ రవి మీడియాకు తెలిపారు. ఎస్సైరవికి ఉత్తమ అవార్డు దక్కడం పట్ల మండల ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పోలీస్, స్టేషన్, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

**పాల్గొన్న ప్రజా ప్రతినిధులు అధికారులు**





**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు కూడా చైర్మన్ ఏనుగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే వరంగల్ జిల్లా కలెక్టర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సత్య శారద, హన్మకొండ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ కమిటి మెంబర్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్రారెడ్డి (కమిటీ కన్వీనర్), ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, అడ్మిన్ కమిటీ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి పనులు, వైద్య సేవల నాణ్యత, రోగులకు అందిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతుల మెరుగుదలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

# డేవిడ్ రెడ్డి సినిమా టైటిల్ తొలగించాలి

**హైందవ రెడ్డి సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** “డేవిడ్ రెడ్డి” తో పెట్టిన సినిమా టైటిల్ ను తొలగించాలని హైందవ రెడ్డి సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి డిమాండ్ చేశారు .రెడ్డి సమాజాన్ని కించపరచే, మతపరమైన ప్రచారం చేసే విధంగా రూపొందుతున్న “డేవిడ్ రెడ్డి” అనే సినిమా టైటిల్‌ను తక్షణం తొలగించకపోతే హైందవ రెడ్డి సేన ఆధ్వర్యంలో ఈ సినిమాని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సినిమా టైటిల్ ద్వారా రెడ్డి సమాజం క్రైస్తవ మతంలోకి మారిందని, స్వాతంత్ర్య పూర్వకాలంలో రెడ్ల నుంచి మతం మారిన వారు స్వాతంత్ర్య సమరయోధులుగా చిత్రీకరించి, ఒక కల్పిత పాత్రను సృష్టించి క్రైస్తవ మత వ్యాప్తిని ప్రోత్సహించడానికి ఈ చిత్రాన్ని ఓ అస్త్రంగా ,ఒక పనిముట్టుగా ఉపయోగించాలని ఉద్దేశంతో ఉన్నట్టు స్పష్టమవుతుందన్నారు. . ఇలాంటి ప్రయత్నాల వల్ల రెడ్డి సమాజం యొక్క గౌరవాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని బలంగా గాయపడే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయం హైందవ రెడ్డి సేన రెడ్డి సమాజం యొక్క ఆత్మగౌరవాన్ని, హిందూ సంస్కృతిని ఎలాంటి బాహ్య శక్తుల నుంచైనా కాపాడటానికి కట్టుబడి ఉందన్నారు.. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి, సినిమా టైటిల్‌ను తోలగించి, రెడ్డి సమాజం భావనలను గౌరవించాలని హైందవ రెడ్డి సేన డిమాండ్ చేస్తుందన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి

**మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు**

**ముఖ్యమంత్రి సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** మహబూబ్ నగర్ జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 5న జడ్చర్లలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. జడ్చర్ల – గంగాపూర్ మధ్యలో ఏర్పాటు చేస్తున్న సభా స్థలాన్ని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. సభా ఏర్పాట్లలో భాగంగా వేదిక నిర్మాణం, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు వంటి అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. భారీ స్థాయిలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి సభకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలతో మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి సభకు అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రతి మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించాలని, గ్రామ స్థాయిలోనూ సమన్వయం పెంచి సభను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత, పేదలకు ఉపయోగపడే పథకాలు అమలు అవుతున్నాయని, ప్రజలకు మెరుగైన పరిపాలన అందుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడి పైన ఉందని ఆయన అన్నారు. గత పది యేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టులను విస్మరించిందని ఆయన ఆరోపించారు. మన పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్నారని ఇప్పుడు వారి ఆశీస్సులతో మన ప్రాజెక్టులు అన్నీ పూర్తిచేసుకుని మన ఉమ్మడి జిల్లాలో సాగు, తాగు నీరుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసుకుందామని ఆయన చెప్పారు. ఈ నెల 5 వ తేదీన జడ్చర్ల లో జరగనున్న, ముఖ్యమంత్రి సభ విజయవంతం కావడానికి ప్రతి గ్రామం నుంచి, మండలం నుంచి కార్యకర్తలను తీసుకొని రావాలని, ప్రతి మండలం నుంచి కనీసం 5 నుంచి 6 వేల మంది కార్యకర్తలు ముఖ్యమంత్రి సభకు రావాలని మొత్తం మీద మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి 15 నుంచి 18 వేల మంది కార్యకర్తలు హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ గోనెల శ్రీనివాసులు, నగర డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాదాల్లో సెటిల్‌మెంట్లు చేసేవారికి "కౌన్సిలింగ్" ఇవ్వండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



**వరంగల్, అక్షిత బ్యూరో:** భూతగాదాల కేసుల్లో మధ్యవర్తిత్వ వహిస్తూ సెటిల్‌మెంట్లకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీ షీటర్లకు లి"కౌన్సిలింగ్"లి నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కెయూసి పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ఏసిపి నర్సింహరావు, ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్ పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికాలికారు. పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలు, స్టోర్, కేసు ప్రాపర్టీగదులు, స్టేషన్ పరిధిలోని వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, బాలమిత్ర పోలీస్ స్టేషన్ క్రీడా ప్రాంగణాన్ని పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ సంబంధించిన రికార్డులను, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులను పరిశీలిస్తూ, పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టివ్‌గా వున్న రౌడీ షీటర్లు, అనుమానితులు ఎవరు, ప్రస్తుతం వాళ్ళు ఎలావున్నారు..ఏం చేస్తున్నారు మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తగాదాల్లో తలదూర్చే రౌడీ షీటర్లతో పాటు బెదిరింపులకు పాల్పడే వారికి ప్రత్యేక "కౌన్సిలింగ్" ఇవ్వాలని, రౌడీ షీటర్లపట్ల సానుభూతి ధోరణి ప్రదర్శించవద్దని, యాక్టివ్‌గా వున్న రౌడీపై నజర్ పెట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ,ముఖ్యంగా స్థానికంగా వున్న సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని, విద్యా సంస్థల్లో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్టేషన్ ఎస్.ఐలు అప్పగించిన సెక్టార్ పరిధిలో నేరాల నియంత్రించడంతో పాటు, ముందస్తు సమాచారాన్ని సేకరించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎస్.ఐలు నవీన్ కుమార్, కళ్యాణ్‌కుమర్, రాజమౌళి పాల్గోన్నారు.

## మలిదశ ఉద్యమకారుడు మహబూబ్ అలీని సన్మానించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:** ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్న సందర్భంలో ఆంధ్ర పెత్తందారులు తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న సందర్భంలో ఏ ఉద్యోగాలు చూసినా 99 శాతం ఆంధ్ర వాళ్లే నీళ్లు లేవు నిధులు లేవు రోజుకి ఆంధ్ర పెత్తందారుల అరాచకాలు ఎక్కువైతున్న సందర్భంగా అంతా గమనించిన తెలంగాణ సమాజం మొత్తం ఏకమై తన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ ఏర్పాటుకు అయితేనే తెలంగాణ సమాజం బాగుపడుతుందని చెప్పి మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున లేస్తున్న సందర్భంగా అచ్చంపేటలో కనివిని ఎరగనటువంటి ఉద్యమాలు చేపట్టినటువంటి జేఏసీ అందులో భాగంగా ఆనాడు మీడియా ఇన్చార్జిగా ఉన్న మహబూబ్ అలీ ఎన్నో ఉద్యమాలు చేసి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉద్యమంలో పాల్గొన్న సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఉద్యమకారులను గుర్తించి సన్మానం చేయడం జరిగినది ఎంతో గర్వంగా ఉంది సన్మానం చేయడం ఇది జీవిత కాలం గుర్తుండిపోయే విధంగా ఈ సన్మానం ఉంటుంది అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి ప్రత్యేక ధన్యవాదాలు.

## జిల్లా మహిళ సమాఖ్య పెట్రోల్ బంక్ నిర్మాణానికి శంకుస్థాపన

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి**



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** హనుమకొండ జిల్లా మడికొండలోని మహిళా ప్రాంగణంలో డీఆర్‌డీఏ, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) ఆధ్వర్యంలో మహిళా సంఘాల సాధికారతకు తోడ్పాటుగా 1 కోటి 50 లక్షల తో నిర్మించనున్న జిల్లా మహిళ సమాఖ్య పెట్రోల్ బంక్ నిర్మాణానికి స్థానిక శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజుతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతే సమాజ అభివృద్ధికి బలమైన పునాదని అన్నారు.మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలను లబ్ధిదారులుగా మాత్రమే కాకుండా యజమానులుగా, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునే స్థాయికి తీసుకెళ్తోందన్నారు.

అదే విధంగా మడికొండలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమని, ఇకపై "మడికొండలో మహిళలు నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ ఉంది" అని గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, బీపీసీల్ ఎం డి సుధీర్, ముఖ్య నాయకులు, ఐకేపీ రీజినల్ కోఆర్డినేటర్లు, సీసీలు, స్వయం సహాయక సంఘాలు పాల్గొన్నారు.

## ఫిల్టర్ బెడ్ ఎంపీపీ పాఠశాల విద్యార్థుల ఘన విజయం

**పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6 సీట్లు కైవసం**

**ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యా ప్రమాణాలు**

**నాణ్యమైన ప్రభుత్వ విద్యకు నిదర్శనంగా నిలిచిన ఫిల్టర్ బెడ్ పాఠశాల**




**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** మందమర్రి పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన పీఎం శ్రీ తెలంగాణ మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి మోడల్ పాఠశాలలో సీట్లు కైవసం చేసుకున్నారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.మోడల్ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించబడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్య శ్రీనివాస చారి తెలిపారు. కష్టపడి చదివి సీట్లు సాధించిన విద్యార్థులను ఆయనతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థుల విజయంలో వారి కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయ బృందం అంకితభావం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలు, కోచింగ్ సెంటర్లపై ఆధారపడకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన అందిస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చగలమని ఈ ఫలితాలు నిరూపించాయని అన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి అందించిన శిక్షణ ఫలితంగానే ఆరుగురు విద్యార్థులు మోడల్ పాఠశాలకు ఎంపిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఎంపికైన విద్యార్థులతో పాటు వారికి మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయ బృందాన్ని కూడా అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వైద్య శ్రీనివాస చారి, ఉపాధ్యాయులు జనగామ ఉమాదేవి, భీంపుత్ర శ్రీనివాస్, జలంపెల్లి, చింతకింది లలిత, గుడివెనక రవి, రమ, మంజుల తదితరులకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలి..


### గ్రామ, వార్డు సభలలో కీలక అంశాలపై చర్చించాలి

### కలెక్టర్ కె. హరిత



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో జూన్ 4, 6, 8, 10 తేదీలలో నిర్వహించే గ్రామ, వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించి పలు కీలక అంశాలపై చర్చించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి అన్ని మండలాల అధికారులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక-- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఈ సభలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి సరఫరా నాణ్యత రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయాలని. క్లోరినేషన్ ప్రక్రియ నిరంతరం జరిగేలా చూడాలని సూచించారు.



పరిశుభ్రత ,డ్రైనేజీల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామాల్లో, మున్సిపల్ వార్డులలో వీధులు, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రేయింగ్ చర్యలు చేపట్టాలని తెలిపారు. మురికి కాలువల పూడికతీత పనులు వేగవంతం చేయాలన్నారు. వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని. నకిలీ విత్తనాల అమ్మకాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం బూత్ లెవెల్ అధికారులు (బీూా) ఓటరు నమోదు, సవరణల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా గ్రామ సభలలో అవగాహన కల్పించాలన్నారు.

వైద్యారోగ్య సిబ్బంది గ్రామాల్లో టీబీ (ఐదీ) వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి సరైన వైద్య సహాయం మరియు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు.

స 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పెండింగ్‌లో ఉన్న సంక్షేమ, అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు అవసరమైన రుణాలు, ప్రోత్సాహం అందించాలని సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం విద్యుత్ ఆదా సమస్యల పరిష్కారాలపై ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహకంతో పాటు నగదు బహుమతి అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ (స్థానిక సంస్థలు), జెడ్పీ సీఈఓ, డీఆర్డీఓ, డీపీఓ, మున్సిపల్ కమిషనర్లు, ఈఈ (=బొ), వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 1098 సేవలు మెరుగు పడేనా?

### వరంగల్ జిల్లాలో 24/7 పని చేయని చైల్డ్ లైన్ ఉచిత సేవలు

### నిర్వహణ, ఆర్థిక ఇబ్బందులు, వాహన మరమ్మతులు సరిగ్గా లేదనే ఆరోపణలు

### శని,ఆదివారాల్లో కనీసం తెరుచుకొని తాళాలు

**వరంగల్, అక్షిత బ్యూరో:** 1098 చైల్డ్ లైన్ వరంగల్‌లో సరిగ్గా స్పందించడం లేదని వింటే బాధగా ఉంది. పిల్లల భద్రత విషయంలో ఆలస్యం కాకూడదనీ స్వచ్ఛంద సంస్థలకు ఈ బాధ్యతలను అప్పజెప్పి నిరంతరం సేవలందించేలా ఏర్పాటు చేశారు. కానీ కనీసం ఇతర శాఖలు పనిచేసినట్లు 10-5 గంటల వరకు కూడా సేవలు అందించడంలో బాలల పట్ల శ్రద్ధ లేకుండా వ్యవహరిస్తున్న ఈ వ్యవహారం పూర్తి విరుద్ధంగా ఉన్నది. దీని వెనుక కారణాలు మరోలా ఉన్నాయి. చైల్డ్ లైన్ నిర్వహణకు నిధులు సక్రమంగా రావడం లేదని వచ్చిన నిధులు సరిపోవడం లేదని కనీసం పెట్రోల్ చార్జెస్ కూడా సక్రమంగా అందడం లేదని వాహన రిపేరింగ్ తదితర అంశాలు సక్రమమైన పద్ధతిలో సాగడం లేదని పేరు చెప్పడానికి ఇష్టపడని సిబ్బంది వ్యక్తపరుస్తున్నారు.

1098 టోల్-ఫ్రీ నంబర్ 24ఇ7 పనిచేయాలి. నెట్‌వర్క్ ఇష్యూ వల్ల కాల్ కనెక్ట్ కాకపోవచ్చు.



అనుకుని ల్యాండ్‌లైన్ నుంచి లేదా వేరే ఫోన్ నుంచి ట్రై చేసిన ఫలితం ఉండడం లేదు.

**వరంగల్ ప్రత్యామ్నాయ నంబర్లులి:**

వరంగల్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ లి: 0870-2449098

జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, వరంగల్‌లి: 0870-2500503

వరంగల్ పోలీస్‌లి: 100 లేదా 8712655222

ఫిర్యాదు చేయండి: 1098 పనిచేయకపోతే నేరుగా చైల్డ్‌లైన్ ఇండియా ఫౌండేషన్‌కు మెయిల్ చేయవచ్చు - వరంగల్ జిల్లాలో సర్వీస్ గ్యాప్ ఉందని స్పష్టంగా రాయండి. ప్రభుత్వ అధికారులు సమన్వయంతో ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ నిర్వహిస్తూ ఆయా సందర్భాల్లో పట్టుబడ్డ పిల్లలను వారికి సహాయం పునరావాసం కల్పించడానికి కూడా సరైన సౌకర్యాలు లేకపోవడం ప్రశ్నార్థకంగా మారింది.

వివిధ ప్రభుత్వ శాఖలు తరచూ చెప్పే మాట 10 98 ఈ నెంబర్కు కాల్ చేస్తే చిన్నపిల్లలకు వెంటనే రక్షణ దొరుకుతుందని వివిధ శాఖల సమన్వయంతో అన్యాయానికి గురవుతున్న చిన్నపిల్లలను రక్షించే అవకాశం ఉంటుందని తరచూ చెబుతుంటారు. కానీ ఈ విషయాలన్నీ చెప్పడం వరకే పరిమితం అవుతున్నాయి ఇప్పటికైనా వరంగల్ జిల్లా యంత్రాంగం స్వచ్ఛంద సంస్థలు ఈ విషయమై తక్షణమే స్పందించి వరంగల్ జిల్లాలో ఓ ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహిస్తున్న చైల్డ్ లైన్ సహాయక బృందాలను అలర్ట్ చేసి 24/7 సేవలందేలా చర్యలు తీసుకోవాలని సామాజిక స్పృహ కలిగిన వారు కోరుతున్నారు.

**1098 ఎలా పనిచేయాలి**

1. కాల్ చేసిన 60 నిమిషాల్లో టీమ్ స్పందించాలి

2. పోలీస్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కౌన్సెలర్లతో కలిసి రెస్క్యూ చేయాలి

కాల్ లిఫ్ట్ చేయకపోవడం, సరైన రెస్పాన్స్ రాకపోవడం, లేదా 60 నిమిషాల్లో రాకపోవడం అన్నీ సర్వీస్ వైఫల్యమే. జిల్లా యంత్రాంగం దీనిని గుర్తించి బాధ్యులను గుర్తించి దీనిని సరిచేయాలని కోరుతున్నారు.

## ఇంద్రపాలనగరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ పూస బలమని బాల నరసింహ





**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గౌరవ ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసన సభ్యులు శ్రీ వేముల వీరేశం గారి సహకారంతో గొంగిడి రమ్య నవీన్ కుమార్ గార్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. సొంత ఇంటి కల నెరవేరిన లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా, ఈ పథకం గ్రామాభివృద్ధికి మరో ముందడుగుగా నిలిచింది. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ ప్రభుత్వం సంక్షేమ పాలనను అందిస్తోందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ మాజీ ఎంపీపీ పూస బాలమణి బాలనరసింహ గారు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగొని వెంకటేశం, వార్డ్ మెంబర్లు కంబాలపెల్లి సత్తయ్య, కప్పల రాజు, కాంగ్రెస్ నాయకులు గర్దాస్ రాగోలు, తదితరులు పాల్గొన్నారు

## ఇంటి నిర్మాణానికి రూ.25 వేల ఆర్థిక సాయం అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** వెల్దండ మండలంలోని అంకమౌనికుంట గ్రామానికి చెందిన మొకరాల వెంకయ్య ఇంటి నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి రూ. 25,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో ఇల్లు నిర్మించుకోలేకపోతున్న నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.మొకరాల వెంకయ్య కుటుంబ సభ్యులు తమ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కోసం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహణ

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం పర్యాటకశాఖ నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయించిన స్థానిక శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాద్ లోని తన నివాసంలో పర్యాటక శాఖ అధికారులతో చేయవలసిన పనుల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ డిఈ హనుమంతు రెడ్డి, ఏఈ నితీష్ కుమార్, ఆర్కి టెక్చర్ హర్ష్ని నాయుడు గణేష్ రాజు ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఆయిల్ అంజయ్య గౌడ్, పి అశోక్ బాబు, ఎం.ఏ. అజీజ్,రావిచెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సైబర్ పోలీస్ స్టేషన్ డిఎస్పీగా వెంకటరమణ




**వరంగల్, అక్షిత బ్యూరో:** సైబర్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ సైబర్ పోలీస్ స్టేషన్ నూతన డి.ఎస్పీ గా నియమించబడిన యం. వెంకటరమణ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల్లో సైబర్ నేరాలపై మరింత అవగాహన కల్పించాలని సీపీ పేర్కొన్నారు. గతంలో ఇక్కడ సైబర్ క్రైమ్ డి.ఎస్పీగా పనిచేసిన కె. గిరికుమార్ మహబూబ్నగర్ సైబర్ క్రైమ్ డిఎస్పీగా బదిలీ అయ్యారు.

## కోరుకున్న చోటుకే పోలీస్ సిబ్బంది బదిలీలు

**వారి ఆరోగ్యం,సేవలు,పనితీరుకు ప్రాధాన్యత**

**పారదర్శకంగా కొనసాగిన కౌన్సిలింగ్**

**జిల్లా ఎస్పి నరసింహ స్పష్టీకరణ**




**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి:** జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్న 77 మంది హెడ్ కానిస్టేబుళ్లు,25 మంది కానిస్టేబుళ్లకు పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా ఎస్పి నరసింహ వెల్లడించారు.వీరంతా వివాదాలకు తావు లేకుండా, ఒత్తిడిని అధిగమిస్తూ ప్రజలకు పోలీసు సేవలు అందిస్తూ చట్ట పరిధిలో సమర్థవంతంగా పని చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఆయా పోలీస్ స్టేషన్ ల నందు సర్వీసు కాలం పూర్తి చేసుకున్న 77 మంది హెడ్ కానిస్టేబుళ్లు,25 మంది కానిస్టేబుళ్లకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి సిబ్బంది కోరుకున్న పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కోరుకున్న చోటుకు పోస్టింగ్ ఇచ్చామని,అనుభవాన్ని ఉపయోగించి పోలీసు సేవలు అందించాలని దిశానిర్దేశం చేశారు. ఆయా పోలీస్ స్టేషన్ల నందు పని చేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన అనుభవం వీరికి ఉన్నదని,కష్టమైన పరిస్థితుల్లో కూడా ఉద్యోగం నిర్వహించి ఈ స్థాయికి వచ్చారన్నారు.మీ అనుభవాన్ని ఉపయోగించి స్టేషన్ హౌస్ అధికారికి,జూనియర్స్ కు,తోటి సిబ్బందికి పనిలో కలుపుకుని కష్టపడి పని చేస్తూ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.కేసుల దర్యాప్తుల్లో సైతం నైపుణ్యం, మెళకువలు చూపాలని,కొత్త చట్టాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్ స్టేషన్ ఇంఛార్జి అధికారిగా పోలీస్ స్టేషన్ లో అన్ని విధులను, పనులను పర్యవేక్షణ చేయాలన్నారు. సమస్యలు, ఫిర్యాదులను పై అధికారుల దృష్టిలో పెట్టాలి.అంతగాక తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడు కోవాలని,సమయం దొరికినప్పుడు వ్యాయామంతో పాటు యోగ చేయాలన్నారు.పిర్యాదు దారుల పట్ల మర్యాద ప్రవర్తించాలని, భరోసా కల్పిస్తూ వేగంగా స్పందించాలని సూచించారు. నేరాలు,తప్పులు చేసే వారు, ప్రజలను ఇబ్బంది పెట్టే వారి పట్ల ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దన్నారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు,ఎస్ఐ రామచందర్ గౌడ్,సెక్షన్ సూపరింటెండెంట్ సబితా రాణీ, సీసీ సందీప్,సిబ్బంది ఉన్నారు.

## విద్యారంభానికి అక్షరాభ్యసమే
# తొలి అడుగు

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**మానకొండూర్ అక్షిత న్యూస్:** పిల్లల విద్యారంభానికి అక్షరాభ్యసమే తొలి మెట్టు అని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.బుధవారం తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలచేత అక్షరాలు దిద్దించి వారిని ఆశీర్వదించారు.

అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లల జీవితంలో అక్షరాభ్యసమే కీలకమన్నారు.ప్రతి చిన్నారి భవిష్యత్తుకు అక్షరాభ్యసమే బలమైన పునాది అని అన్నారు. చిన్నారులు చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకోవాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. అందులో భాగంగానే నూతన భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. పిల్లలకు మెరుగైన వసతులు, సురక్షితమైన వాతావరణంలో విద్యా, పోషకాహార సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు





వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమాధికారి ఎం.సరస్వతి, ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

"78 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ"

ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ,సీఎంఆర్ఎఫ్, చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తిమ్మాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 78మందికి సీఎంఆర్ఎఫ్ కింద మొత్తం రూ.26.23 లక్షలు మంజూరు కాగా, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సాయం అందిస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందన్నారు. లబ్ధిదారులు అందుకున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు,ఆసోద శ్రీనివాస్,పెరుక శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి తిరుపతిరెడ్డి, తమ్మనవేణి రాములు యాదవ్, ఎలుక రాజు, నోముల అనిల్, గుంటి మల్లేశం,సుంకె నరేందర్, మాచర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో
# ఘనంగా ప్రారంభమైన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ శిక్షణ శిబిరం

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం జిల్లా కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అధ్యక్షతన ఘనంగా ప్రారంభమైంది. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణ శిబిరంలో జిల్లా నలుమూలల నుండి సుమారు 250 మంది పార్టీ ప్రతినిధులు, పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు ప్రతినిధుల నమోదు ప్రక్రియ నిర్వహించగా, అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావు కు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో శిక్షణ శిబిరాన్ని అధికారికంగా ప్రారంభించారు.






ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాకుండా జాతీయ పునర్నిర్మాణానికి అంకితమైన ఉద్యమంగా ఎదిగిందని పేర్కొన్నారు. సిద్ధాంతాలు, విలువలు, క్రమశిక్షణ, సేవా భావం ఆధారంగా పార్టీ కార్యకర్తలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలన్నారు. బిజెపి చరిత్ర, వికాసం, సిద్ధాంతాలపై సమగ్ర అవగాహన ప్రతి కార్యకర్తకు ఉండాలని సూచించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై విశిష్ట స్థానాన్ని సంపాదించిందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. దేశం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక సవాళ్లను అర్థం చేసుకొని ప్రజలకు సరైన దిశానిర్దేశం చేయగల నాయకత్వాన్ని కార్యకర్తలు పెంపొందించుకోవాలని సూచించారు.జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శిక్షణా తరగతులు ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ శిబిరం ఉపయోగ పడుతుందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని తెలిపారు.మొదటి రోజు ప్రశిక్షణ శిబిరంలో బిజెపి సిద్ధాంతం, పార్టీ చరిత్ర మరియు వికాసం, భారత రాజకీయ పరిస్థితులు, సంస్థాగత నిర్మాణం, కార్యకర్తల బాధ్యతలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సోషల్ మీడియా వినియోగం, సమర్థవంతమైన ప్రజా సంబంధాలు, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై వివిధ రంగాల నిపుణులు మరియు పార్టీ సీనియర్ నాయకులు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు మాజీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ జిల్లా ఇన్చార్జి గంగాడి మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిలు సిరికొండ శ్రీనివాస్ కర్నెల్ల మధుకర్ బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్ లింగంపల్లి శంకర్ అల్లాడి రమేష్ కుమ్మరి శంకర్ బిజెపి రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి చంటి మహేష్ కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్ దశరథం రెడ్డి జిల్లా పదాధికారులు, వివిధ మండలాల అధ్యక్షులు మండల పదాధికారులు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# సొంతింటితో కుటుంబానికి భద్రత

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్ అక్షిత న్యూస్:** సొంత ఇళ్లతో కుటుంబాలకు భద్రత చేకూరుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండలం వెల్ది గ్రామంలో జరిగిన పలు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తుందన్నారు. అందుకే ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా వేలాది మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. వెల్ది గ్రామంలో ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకుని గృహప్రవేశం చేస్తున్న కుటుంబాలు అభివృద్ధికి ప్రతీకలని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, తాగునీరు, రహదారులు, విద్యుత్, విద్య, వైద్య రంగాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి కొనసాగుతోందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ విజయ్ కుమార్, గ్రామ పెంచాల సర్పంచ్ కిషన్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎన్.బాపురావు, పార్టీ నాయకులు గుజ్జ ప్రభాకర్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, , బందెల మహేందర్, తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**"మద్దికుంటలో"**

మానకొండూర్ మండలం మద్దికుంట గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి బోనాల జాతరకు బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఎమ్మెల్యే ఎల్లమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. జాతరలో పాల్గొన్న భక్తులతో కలిసి ఆయన అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక హారతులు సమర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి చల్లని చూపు, కరుణ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామాలు సుభిక్షంగా ఉండి, రైతులు పంటలతో కళకళలాడాలని, యువత ఉపాధి అవకాశాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని పేర్కొంటూ, ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.

జాతరను విజయవంతంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలను ఎమ్మెల్యే అభినందించారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదెలు గౌడ్, మద్దికుంట గ్రామ సర్పంచ్ బుర్ర శ్రీధర్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ గౌడ్, , కానిగంటి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై బీజేపీ దాడి

**సర్ పేరుతో ఓటర్ల జాబితా ప్రక్షాళనకు బీజేపీ కుట్ర**

**బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమం..**

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి**

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు కాపాడుకోవాలని,సర్(ఓటర్ల జాబితా ప్రత్యేక ధ్రువీకరణ) పేరుతో మైనారిటీలు,దళితులు, ఆదివాసీల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ఆరోపించారు.బుధ వారం జిల్లా కేంద్రంలోని ఓ హోటల్ లో రెండు రోజులపాటు జరిగే సిపిఐ ( ఎం )పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించి, మాట్లాడారు.ధ్రువీకరణ పత్రాల లేమి కారణంగా పేద ప్రజలు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ఎన్నికల ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. ప్రజలు ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రజాస్వామ్య విధానానికి బదులుగా ప్రభుత్వమే ఓటర్లను ఎంపిక చేసే పరిస్థితికి దేశాన్ని నెట్టివేస్తోందన్నారు.బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తమ ఇష్టానుసారం పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్ ధరలను పెంచుతుందని ఆరోపించారు.ఇప్పటికే యుద్ధాల మూలంగా ప్రజలపై బారాలు పడి ఇబ్బంది పడుతున్న ప్రజలపై మునిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఇంధన ఆయిల్ ధరలు పెంచడం సమంజసం కాదన్నారు. ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు.ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు ఎలాంటి గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు పెంచమని చెప్పి రోజు విడిచి రోజు పెంచడంలో అర్థం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆరోపించారు.మహిళలకు రూ.2500,వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు గ్యాస్ సబ్సిడీ,నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వంటి హామీలు అటకెక్కించారని విమర్శించారు. ఈ బిల్లు అమలు అయితే కోట్లాదిమంది ఉపాధి కూలీలు ఉపాధి హామీ పనులకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. వడదెబ్బ బాధితులకు ప్రభుత్వం రూ.10 లక్షలు చెల్లించాలన్నారు.ఈ శిక్షణ తరగతుల ప్రారంభ సూచికగా సిపిఎం పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు.సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతులలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు,మట్టిపెల్లి సైదులు,కోట గోపి,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు,మండల,పట్టణ శాఖ కార్యదర్శిలు,సిపిఎం మండల,పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.




## బాసర ట్రిబుల్ ఐటీలో సీటు పొందిన విద్యార్థికి సన్మానం



**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:** 2025-2026 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 570 మార్కులు సాధించి డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాల విద్యార్థిని ఎం.బిందు మాధవి ట్రిబుల్ ఐటీ బాసరలో సెలెక్ట్ కావడం జరిగింది. ఈ సందర్భంగా మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈశ్వరమ్మ వెంకటయ్య, మండలం ఎంఈఓ బషీర్ అహ్మద్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు భాషమోని కొండయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంగమ్మ .బిందు మాధవిని సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుత్ప పాఠశాలలో ఘనంగా బడిబాట కార్యక్రమం.....!




**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:** ఆలూర్ మండలంలోని గుత్ప గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభ నిర్వహించి గ్రామంలోని ప్రతి చిన్నారి విద్యాభ్యాసం కోసం పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులను గుర్తించి, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత సౌకర్యాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు లభిస్తున్న అనేక సదుపాయాలను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. దృపతి కుమార్ వివరించారు. అనంతరం బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గ్రామ సర్పంచ్ కమల దశరథ్ ఆవిష్కరించారు. తర్వాత ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థుల నమోదు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 20 మంది ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులను గుర్తించి, వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతపై కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమల దశరథ్, ఉప సర్పంచ్ దేవన్న (చిన్నారెడ్డి), ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. దృపతి కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగమేశ్వర్, వీడీసీ అధ్యక్షుడు నెహ్రూ, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కొనరావుపేట మండలం మర్తన్నపేట, కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డుల (స్టడీ టూర్) సందర్శనలో వేములవాడ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు



రాజన్న సిరిసిల్ల, అక్షిత: వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ స్టడీ టూర్ కార్యక్రమం లో భాగంగా వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు వివిధ ప్రాంతాలలో ఉన్నటువంటి మార్కెట్ యార్డులను,ఆయా ప్రాంతాల్లో పండించే పంటలను సందర్శించడానికి వెళ్లారు. సందరకు వెళ్ళిన వారిలో వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు కత్తి కనకయ్య, ఖమ్మం గణేష్, పాలకుర్తి పరశురాం, చెరుకు శంకర్, మానుపాటి పరుశురాం తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె హరిత



ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో: జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో బుధవారం జిల్లా కలెక్టర్ కె హరిత ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని నీటి పారుదల కార్యనిర్వాహక ఇంజనీరు కార్యాలయం, పంచాయతీ రాజ్ భవనాల శాఖ సబ్ డివిజన్ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సిబ్బంది సమయపాలనను పాటించాలన్నారు. నీటి పారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయంలో తనిఖీ సందర్భంగా మాట్లాడుతూ. చెరువులు, కాలువల మరమ్మత్తులను త్వరితగతిన చేయాలని, ఎలాంటి ఆటంకం కలగకుండా సాగునీటిని అందించాలని కోరారు. కాలువలలో పూడికతీత పనులు త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు వచ్చేలా చూడాలని, కాలువల తూముల మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు. కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ తనిఖీలో కార్యాలయాల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి నూతన ఎంపీడీవోకు ఘన సన్మానం



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: తలకొండపల్లి మండల నూతన ఎంపీడీవో సీతారామమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వెల్జాల్ గ్రామస్థులు ఈరోజు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్నా సంప్రదించవచ్చని ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి సింగల్ విండో డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ అంజయ్య గౌడ్ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ నాయకులు ప్రొద్దుటూరు అశోక్ తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో వట్టెం రిజర్వాయర్ వద్ద ఏర్పాట్ల పరిశీలన

నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన వట్టెం వెంకటేశ్వర రిజర్వాయర్ పంప్‌హౌస్‌ను సందర్శించనున్న నేపథ్యంలో బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి లు సంయుక్తంగా ఏర్పాట్లను పరిశీలించారు.

నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని కుమ్మెర గ్రామ సమీపంలో ఉన్న వట్టెం వెంకటేశ్వర రిజర్వాయర్, పంప్‌హౌస్ ప్రాంతాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 5 న సందర్శించనున్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని ఎల్లూరు రిజర్వాయర్,హెడ్ రెగ్యులేటర్,నార్లాపూర్ రిజర్వాయర్ ,డెలివరీ సిస్టర్న్స్,ఎం జి కె ఎల్ ఐ లిఫ్ట్ -1 పంప్ హౌస్ పరిశీలించిన అనంతరం హెలికాప్టర్ ద్వారా నార్లాపూర్ రిజర్వాయర్ , హెడ్ రెగ్యులేటరీ, ప్యాకేజ్ 3 కెనాల్ పనులు, ఏదుల రిజర్వాయర్ పంప్ హౌస్ పనులను పరిశీలించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి కుమ్మెర చేరుకుంటారు. వట్టెం రిజర్వాయర్ కి సంబంధించి ప్యాకేజీ 8 ,9, 10,11 పనులను తనిఖీ చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై కుమ్మెర గెస్ట్ హౌస్ వద్ద సమీక్ష నిర్వహించారు.



ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను పరిశీలించి, అక్కడి భద్రతా ప్రమాణాలు, వాహనాల పార్కింగ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధుల కోసం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలపై అధికారులకు జిల్లా కలెక్టర్ ,ఎస్ పి తో పాటు సి ఎం భద్రతా అధికారులు పలు సూచనలు చేశారు.

అనంతరం వట్టెం రిజర్వాయర్ పంప్‌హౌస్ వద్ద నిర్వహించిన సమీక్ష సమావేశంలో సి ఎం పర్యటనకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రి ప్రయాణ మార్గాలు, భద్రత, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ తరపున పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి అదనపు పోలీసు బలగాలను మోహరించనున్నట్లు పేర్కొన్నారు. వాహనాల తనిఖీలు, ప్రవేశ నియంత్రణ, ట్రాఫిక్ మళ్లింపులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు.

వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి కూడా భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించి, సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## డిపెండెంట్ కార్మికులకు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలి

**జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా**

**ఏరియా జీఎం కు వినతి పత్రం అందజేత**

**ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**




అక్షిత ప్రతినిధి భూపాలపల్లి : సింగరేణిలో మెడికల్ అన్ ఫిట్ పొందిన కార్మికుల పిల్లలకు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి వ్యాప్తంగా 400 మంది కార్మికులు డీపెండెంట్ ఉద్యోగాలు పొంది ఉన్న వారికి నియామక పత్రాలు అందజేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొరిమి రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి వ్యాప్తంగా వివిధ అనారోగ్య కారణాలవల్ల మెడికల్ అన్ఫిట్ పొందిన కార్మికుల పిల్లలకు సుమారు 400 మంది డిపెండెంట్ ఉద్యోగం పొంది ఉన్నారని వారికి ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యం నియామక పత్రాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఓపిక నశించి ఈరోజు సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే జూన్ నెలలో సమ్మె కైనా సిద్ధమేనని హెచ్చరించారు. అనంతరం డిపెండెంట్ లకు కార్మికుల కు నియామక పత్రాలు ఇవ్వాలని కోరుతూ స్థానిక జీఎం ఏ రాజేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీలు ఆసిఫ్ పాషా, జి శ్రీనివాస్, కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, బ్రాంచ్ కమిటీ నాయకులు తోట రామచందర్, ఫిట్ సెక్రెటరీలు రాజేందర్, గణేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్, సుమారు 200 మంది కార్మికులు పాల్గొన్నారు..

# అక్షిత కథనంతో కదిలిన వైద్యశాఖ..!

**పీఎం బ్రదర్స్‌పై అధికారుల విచారణ..**

**నివేదికకు రంగం సిద్ధం**




భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత బ్యూరో: పీఎం బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో వైద్య నిర్లక్ష్యం, రోగుల ప్రాణాలతో చెలగాటం, అనుమతులపై అనుమానాలు వంటి అంశాలపై అక్షిత పత్రికలో ప్రచురితమైన సంచలన కథనం జిల్లా వైద్యశాఖను కదిలించింది. పత్రికలో వెలుగులోకి వచ్చిన అంశాలను సీరియస్‌గా తీసుకున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఆస్పత్రిపై విచారణకు ఆదేశించారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు 02-06-2026న కొత్తగూడెంలోని పీఎం బ్రదర్స్ ఆస్పత్రిలో తనిఖీలు నిర్వహించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రాందాస్ ఆధ్వర్యంలో అధికారులు ఆస్పత్రిని పరిశీలించి, పత్రికలో ప్రచురితమైన అంశాలపై సమగ్ర విచారణ చేపట్టారు.వైద్య సేవలు, అనుమతులు, సదుపాయాలు, నిర్వహణ విధానంపై వివరాలు సేకరించిన అధికారులు పూర్తి స్థాయి నివేదికను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ నివేదికను జిల్లా వైద్యాధికారితో పాటు జిల్లా కలెక్టర్‌కు త్వరలో సమర్పించనున్నారు.ఇటీవల అక్షితలో ప్రచురితమైన కథనం ప్రజల్లో చర్చనీయాంశంగా మారగా, అధికార యంత్రాంగం స్పందించి విచారణ చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. విచారణ నివేదికలో ఏ అంశాలు వెలుగులోకి వస్తాయన్నదానిపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది."ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన అక్షిత.. స్పందించిన అధికారులు" అనే చర్చ ఇప్పుడు జిల్లాలో వినిపిస్తోంది.